



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 18 మే 2025 పేజీలు 11


మిషన్ భగీరథ పైపు పగిలి

## వృధాగా పోతున్న తాగునీరు

### పట్టించుకోని అధికారులు



పెద్దేముల్ మండల జనగాం వద్ద మీషన్ భగీరథ పైపు పగిలి నీరు వృధా పోతున్న దృశ్యం.

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( మే 17):పెద్దేముల్ మండల జనగాం గ్రామ శివారులోని గుట్ట వద్ద మిషన్ భగీరథ పైపు పగిలి రెండు రోజుల నుండి తాగునీరు వృధా పోతున్న ఎవరు పట్టించుకోవడం లేదని పలు గ్రామల ప్రజలు అంటున్నారు.ఈ విషయాన్ని సంబందిత అధికారులకు పిర్యాదులు చేసిన లాభం లేదని, కనీసం సంబందిత అధికారులు కన్నెత్తి చూడటం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. ఇప్పటికే పలు గ్రామాలల్లో మిషన్ భగీరథ నీరు అందక నానా ఇబ్బందులు పడుతుంటే, కనీసం పైపు పగిలి రెండు రోజుల నుండి తాగునీరు వృధా పోతున్న సంబందిత అధికారులు పట్టించుకోక పొవడం సిగ్గు చేటని అంటున్నారు. ఇంతకు మిషన్ భగీరథ అధికారులు ఎవరు వారు ఎక్కడ ఉంటారు ... కనీసం మండలంలకు వారంలో ఓ రోజు కూడ రావడం లేదని మండల ప్రజలు భగ్గు మంటున్నారు.ఇప్పటి కైన ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పగిలిన మిషన్ భగీరథ పైపును బాగుచేసిన నీటి సమస్య రాకుండా చుడాలని జనగాంతో పాటు పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఎక్లాస్‌ఖాన్‌పేటలో ఎమ్మెల్యే తీన్మార్..

- గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు
- కక్ష రాజకీయాలకు కాంగ్రెస్ దూరం
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ ( మే 17): షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ స్వగ్రామమైన కేశంపేట మండలం ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి తీన్మార్ స్టెప్పులు వేశారు. కేశంపేట మండల పరిధిలోని ఎక్లాస్‌ఖాన్‌పేట, భైర్ఖాన్‌పల్లి గ్రామాల్లో ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమిపూజ చేసి మాట్లాడారు. గత ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలతో కూడిన రాజకీయాలు చేసిందని, కక్ష్యారాజకీయాలకు కాంగ్రెస్ దూరమన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో ఇలాంటి రాజకీయాలు, దౌర్జన్యాలు చేయమని, ప్రజలకు అండగా ఉంటామన్నారు. ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామానికి 37ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. మిగతా 2లో

# యంత్రాల కొరత ... వరి రైతుల వ్యథ ...

- ఇబ్బందులు పడుతున్న రైతన్నలు
- పట్టించుకోని అధికారులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( మే 17): వరి రైతులకు ఏలా కష్టాలు తప్పడం లేదు. పంటలు చేతికి వచ్చిన సమయానికి కోతలు కాక, కోతలు జరిగిన కొనుగోలు కేంద్రాల వద్ద బార్‌దాన్ లేక ...బార్‌దాన్ ఉన్నా సరైన సమయానికి తుకాలు కాక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మిగతా 2లో



# అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రభుత్వంపై విమర్శలా

- భాస్కర్‌రెడ్డిని విమర్శస్తే సహించేదిలేదుని బిఆర్‌ఎస్ నేలకు హెచ్చరిక
- మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చాకలి యాదయ్య
- కాంగ్రెస్‌తోనే మహేశ్వరం అభివృద్ధి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే17): కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వంపై వివర్శలు చేస్తున్నారని మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చాకలి యాదయ్య,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కాకి ఈశ్వర్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రఘుపతి కన్వెన్షహాల్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ పథకాల పై విమర్శలు చేయడం సరైనదికాదని ,ఇలాంటి విమర్శలు పార్టీ సమావేశంలో విమర్శంచుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచి 2సార్లు మంత్రి పదవులు అనుభవించి ఈ రోజు కాంగ్రెస్ పార్టీనే అవమానించడం దురదృష్టకరని పేర్కొన్నారు. చేవెళ్ల ఎస్సి రిజర్వేషను కావడంతో మిగతా 2లో

# ఎక్లాస్‌ఖాన్‌పేటలో ఎమ్మెల్యే తీన్మార్..



**మొదటిపేజీ తరువాయి...** గత పదేళ్లల్లో మీ గ్రామంలో ఏ ఒక్క ఇల్లైనా ఇచ్చారా? ఎవరైనా మీ ఇంటి ముందుకు వచ్చి సమస్యలు అడిగి తెలుసుకున్నారా? అని ప్రశ్నించారు. ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలో ఎం చేశారో? ఎన్ని దౌర్జన్యాలు చేశారో తమకు తెలుసన్నారు. ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామస్తులకు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాదయ్యయాదవ్‌తోపాటు తాను కూడా ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. గత ప్రభుత్వ, పాలకుల వైఫల్యం కారణంగానే పల్లెల్లో పదేళ్లకాలంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదన్నారు. నాలుగేళ్లల్లో ప్రతిఒక్కరికీ ఇంటిని నిర్మించి ఇచ్చే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యేపై పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆజంఅలీ, ఇన్‌చార్జి ఎంపీడీవో కిష్టయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, నాయకులు ఇబ్రహీం, శ్రీధర్‌రెడ్డి, గిరియాదవ్, జగదీశ్వర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్దార్ నగర్ మార్కెట్‌లో వారి కొనుగోలు కేంద్రం ప్రారంభం ఏర్పాటు చేయండి : రాపోలు నర్సిములు



షాబాద్ మేజర్ న్యూస్ ( మే 17 ) :షాబాద్ మండల కేంద్రంలోని సర్దార్ నగర్ మార్కెట్ లో వరి కొనుగోలు కేంద్రాన్ని వెంబడే ప్రారంభించాలని తెలంగాణ ప్రజా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు రాపోలు నర్సింలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ప్రైవేట్ లో వడ్లు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ఆయన అన్నారు. వెంబడి వరి కొనుగోలు కేంద్రంను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అలాగే బోనస్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. ప్రైవేట్ లో 1800 కి కొనుగోలు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం బోనస్ తో సహా కొనుగోలు చేయాలని ప్రభుత్వం ను డిమాండ్ చేయడం జరిగింది.

## అనారోగ్య బాధితులకు ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి సహాయనిధి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 17) అనారోగ్యాల బారిన పడిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపద్బాంధవుడు లాంటిదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండాకు చెందిన ఈశ్వర్ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. తన వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం సహాయం అందించాలని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు . అందుకు స్పందించిన ప్రభుత్వ నుండి మంజూరైన 13 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును శనివారం ఎమ్మెల్యే బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు.అనారోగ్యాల బారిన పడినవారు ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో నాయకులు విజయ్ రాథోడ్, వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రెనోవా హాస్పిటల్స్‌లో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



హైదరాబాద్,మేజర్ న్యూస్(సిటీ ప్రతినిధి): వైద్య రంగంలో నర్సుల సహకారాన్ని గుర్తించే లక్ష్యంతో ప్రపంచ వ్యాప్తంగా ఏటా మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని నిర్వహిస్తారు .వైద్యులతో కలిసి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడంలో వారు చేస్తోన్న కృషి,అన్ని సమయాల్లో రోగికి తోడు గా ఉంటూ జబ్బును నయం చేయడంలో వారి పాత్రపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈరోజు ముఖ్య ఉద్దేశం. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం లో భాగంగా మే 17న, రెనోవా హాస్పిటల్స్, హైదరాబాద్ కొంపల్లిలో , రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్,డాక్టర్ శ్రీధర్ పెద్దిరెడ్డి, చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్‌ఆధ్వర్యంలో,రోగుల పట్ల అంకితభావంతో సేవలందిస్తున్న నర్సులను ఘనంగా గౌరవించింది. వారి సేవలు ఎంతో విలువైనవని ప్రశంసించింది. తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఈ వైద్య సిబ్బందికి రెనోవా హాస్పిటల్స్ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి అభినందనలు తెలిపారు.నర్సులు స్వయం గా సంప్రదాయ నృత్యాలు, సంగీత ప్రదర్శనలు, ప్రదర్శించారు.ముందుగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం హాస్పిటల్ నర్సులతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రెనోవా మిడ్ లెవల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ సిఈఓ డా. రాధాకృష్ణ రావు సాగి మాట్లాడుతూ ..."నర్సులు ఆరోగ్య వ్యవస్థకు వెన్నెముక వంటివారు. వారి సంక్షేమం మాకు అత్యంత ప్రాధాన్యమైనది.ప్రతి నర్సు భద్రమైన, ప్రోత్సాహ కరమైన వాతావరణంలో ఎదగాలని, ప్రతి రోగికి మంచి వైద్యం అందించాలని కోరుకుంటున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సిఓఓ రవీంద్రనాథ్ మాట్లాడుతూ ... ఈ ఏడాది నినాదం మన నర్సులు, మన భవిష్యత్తు". నర్సులు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు గుండె వంటివారు. వారి ఆరోగ్యం మాకు చాలా ముఖ్యం. వారి అసాధారణమైన కృషిని ఇవాళ గుర్తు చేసుకుంటూ వారికి నిరంతరం మద్దతునిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. కె. కృష్ణ మోహన్, డైరెక్టర్,సీనియర్ కన్సల్టెంట్ జనరల్,అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది తదిరతులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణకు జరిగిన అవమానంపై

### జాతీయ మాల ఐక్యవేదిక గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ కరింగాల మారుతి ఆగ్రహం...

హైదరాబాద్,మేజర్ న్యూస్: స్థానిక ఎంపీ అయిన వంశీకృష్ణను దళితుడు అనే నేపంతోనే పుష్కరాలలో ఆహ్వానించ లేదని, ఇన్విటేషన్ లో ఆయన ఫోటో పెట్టకుండా ప్రోటోకాల్ ను విస్మరించారని మారుతి అగ్రహం వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖ అధికారులు కావాలనే ఇలా చేశారు కాబట్టి కమిషనర్ని మరియు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని మారుతి డిమాండ్ చేయడం జరుగుతుంది. ఇది యావత్ దళిత జాతిపై జరిగిన విపక్ష అని, ఇది బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి 24 గంటల సమయం ఇస్తున్నాం.

## యంత్రాల కొరత ... వరి రైతుల వ్యథ...

**మొదటిపేజీ తరువాయి...** గతంలో పెద్దేముల్ మండలంలో డీపీఎంఎస్, మహిళ సంఘాలు (ఐకేపీ) తో పాటు పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘాల కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మండలంలోని మంబాపూర్, మన్‌సాన్‌పల్లి, పెద్దేముల్, ఖాణాపూర్, పెద్దేముల్, గాజీపూర్‌తో పాటు పలు గ్రామాలల్లో వరి కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేది. ప్రభుత్వం వారికి సమయానికి కమీషన్ డబ్బులు చెల్లించక పోవడంతో ఐకేపీ, రైతు సేవా సహకార సంఘాలు కొనుగోలు కేంద్రాలను రద్దు చేసింది. దీంతో చివరకు తాండూరు డీసీఎంఎస్ ద్వార వరి కోనుగోలు కేంద్రాలు కోనసాగతురన్నాయి. వారు రైతులకు పూర్తి బార్‌దాన్ సమయానాకి అవదచేయక , సరైన సమయానికి తుకాలు చేయక పోవడంతో రైతులు పడరాన్ని పాట్లు పడుతున్నారు.కోతలు కోసిన రైతులు బార్‌దాన్ కోసం కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.మరి కొంత మంది రైతులు సరైన సమయానికి తుకాలు కాకా నానా తంటాలు పడుతున్నారు. దానికి తోడు ఉరుములు మెరుపులతో ధాన్యం పడిసి ముద్దవుతుందని మరి కొంత మంది వాపోతున్నారు.పెద్దేముల్ మండలంలోని జనగాం, మంబాపూర్, పెద్దేముల్, గాజీపూర్, చైతన్యనగర్, దుగ్గాపూర్, మన్‌సాన్‌పల్లి, మారేపల్లితండాతో పాటు పలు గ్రామాలల్లో రైతులు 100 కు 80శాతం మంది వరి పంటలు సాగు చేస్తున్నారు.గత వారం రోజుల నుండి అడప దడప వర్షాలు కురియడంతో వరి పంటలు చేతికి వచ్చిన రైతులు భయందోళనకు గురవుతున్నారు.ముఖ్యంగా సమయానికి వరి కోత యంత్రాలు దొరకక ఏటా ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు.వరి పంటల సాగుకు మండలంలో అనువైన నేలలు ఉండటంతో రైతులు వరి పంటలను అధికంగా సాగుచేస్తున్నారు.వరి పంటల బదులు ఇతర పంటలు సాగుచేయాలని చెప్పిన రైతులు మాత్రం వరి పంటల సాగుపై ఆసక్తి చూపుతున్నారు.గతంలో కోటపల్లి ప్రాజెక్టు ద్వార వరి పంటలు సాగుచేసేది. ప్రస్తుతం బోరు బావులు, చెరువులు, కుంటల నీటి ద్వార వరి పంటలను రైతులు అధికంగా సాగుచేస్తున్నారు.ఇప్పటికైన ప్రభుత్వం వరి రైతులకు సకాలంలో బార్‌దాన్, తుకాలు చేయాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రభుత్వంపై విమర్శలా

**మొదటిపేజీ తరువాయి...** 2009 మహేశ్వరం జనరల్ సిటు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి సబితాఇంద్రారెడ్డికి టికెట్ ఇచ్చి గెలిపిచి హోంమంత్రిని చేస్తే కాంగ్రెస్ పార్టీని మోసం చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మానుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను పేద ప్రజలకు అందిచడం జరుగుతుందని , గత బిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలను బిఆర్ఎస్ నాయకులకే అందించారని అన్నారు. మహేశ్వరం మండలం కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే అభివృద్ధి చెందిదని ,బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. దేప భాస్కర్‌రెడ్డిని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేతకు లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రి బస్సు,రెండు వందల యూనిట్ల కరేంట్ ,సన్న బియ్యం పథకాలు అమలు చేసి ప్రజలకు ప్రజాపాలన అందిస్తున్నామని తెలిపారు. రైతులకు 2 లక్షల వరకు రుణామాఫి చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నందిగామ నర్సింహ్మా,ఆవుల యాదయ్య, శివగంగ దేవాలయ కమిటీ ఛైర్మన్ అల్లే కుమార్,యూత్ అధ్యక్షుడు రాజు గొల్లురి ,మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు లాజర్,జావేద్,బిక్షపతి, జంగయ్య, శివ, ప్రవీణ్, పాండు, నర్సింహ్మా,సుభాష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## గాలిగుడలో అక్రమంగా పిల్టర్ ఇసుక ట్రాక్టర్ సీజ్



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే.18): మండల పరిధిలోని గాలిగుడ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక ను పిల్టార్ చేసి న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు స్థానిక ఎస్ ఐ విజయ్ తెలిపారు. ఎస్ ఐ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కలసి అక్రమంగా ఇసుకను పీల్టర్ చేసి ట్రాక్టర్లతో తరలిస్తుండగా ఓ ట్రాక్టర్ ను శనివారం నాడు సీజ్ చేసినట్లు ఎస్ ఐ తెలిపారు. గాలి గూడ గ్రామానికి చెందిన దివిటీ శ్రీను, వెంకటేష్. ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు

## ఓ... పెళ్లి కానీ ప్రసాదూ....

# పప్పన్నం ఎప్పుడూ ?

- ⇨ 30 ఏళ్లు దాటినా పెళ్లి ఊసెత్తని యువత
- ⇨ స్థిరపడ్డాకే భాజా భజంత్రీలు అంటున్న యువత
- ⇨ ఇటీవల సోషల్ మీడియా ఎఫెక్ట్⇨
- ⇨ పెరిగిపోతున్న 'పెళ్లికాని ప్రసాదు'ల సంఖ్య
- ⇨ అమ్మాయిల కోరికలే కారణమా ?
- ⇨ తమ మనోభావాలకు అనుగుణంగా జీవిత భాగస్వామిని ఎంచుకుంటున్న యువతరం
- ⇨ వివాహం కావాలంటే సొంతిల్లు, ఉద్యోగం ఉండాల్సిందేనా ?



*"పెళ్లి ఎప్పుడవ్వతుంది బాబు...నీకు పిల్ల ఏడ దొరుకుతుంది బాబు".. అని పాడుకోవాల్సిన పరిస్థితి మగపిల్లలున్న తల్లిదండ్రులకు ఎదురవుతోంది. పెళ్లంటే నూరేళ్లపంట. కానీ నేటి యువత పెళ్ళంటేనే భయపడిపోతున్నారు. తల్లితండ్రులు కష్టపడి పిల్లలను పెంచి పెద్ద చేస్తున్నారు. విద్య నేర్పించి ఉద్యోగాలు వచ్చేంతవరకు పోషిస్తున్నారు. కొడుకు, కోడలు, అల్లుడు, కూతురు సంతోషంగా కళ్ల ముందు తిరుగుతుంటే చూడాలని ఆశపడుతున్నారు. కానీ తల్లిదండ్రుల ఆశలను వారి బిడ్డలు నీరు కారుస్తున్నారు. ఇలా పెండ్లి సంబంధం కుదుర్చుకోవాలంటే అటు ఏడు తరాలు ఇటు ఏడు తరాలు చూడాలనేది ఒకప్పటి మాట. నేడు ఓ వైపు టెక్నాలజీ పుణ్యమా అని ఆన్లైన్లోనే సంబంధాలు మాట్లాడుకుంటున్నారు. మరోవైపు మ్యారేజ్ బ్యూరోలు, మధ్యవర్తుల ద్వారా వివాహాలు కుదుర్చుకుంటున్నారు. మరి అసలు సమస్య ఇక్కడే ఎదురవుతోంది. పెళ్లంటే కొందరు ఆమడ దూరం పరిగెత్తి వాయిదాలు వేస్తున్నారు. చేసుకుంటాంలే తొందర ఏముందని తల్లితండ్రులను వేదనకు గురి చేస్తున్నారు. కళ్ళముందే బిడ్డలు ముసలోళ్ళు అయిపోతుంటే తల్లిదండ్రుల వేదన అంతా ఇంతా కాదు.*

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 17) :**
30 ఏళ్లు దాటిపోతున్న పెండ్లి విషయంలో ఒక నిర్ణయానికి నేటియువత రాలేకపోతున్నారు. మీ కొడుకుకు ఇంకా పెళ్లి చేయలేదా. మీ కూతురికి ఇంకా పెళ్లి చేయలేదా, పప్పన్నం ఎప్పుడు పెడతావని ఎదురుపడిన వాళ్లు అడుగుతుంటే సమాధానం చెప్పలేక తల్లిదండ్రులు మదన పడుతున్నారు. పెళ్లి చేస్తే ఒక ఇంటివాడు అయితే చూడాలన్న తల్లిదండ్రుల ఆశలను బిడ్డలు నీరు కారుస్తున్నారు. కళ్లెదుటే బిడ్డలు ముసలోళ్ళు అయిపోతుంటే తట్టు కోలేకపోతున్నారు. త్వరగా పెళ్లి చేసుకొని మాకు ఆసరాగా ఉంటారనుకుంటే మేమే వాళ్లకు ఆసరాగా ఉండాల్సివస్తోందని తల్లిదండ్రులు బాధపడుతున్నారు. చుట్టు పక్కల బంధువులు, తెలిసిన వాళ్లు మీ బిడ్డల పెళ్లి ఎప్పుడు అని అడుగుతుంటే సమాధానం చెప్పుకోలేక తీవ్ర వేదనకు గురవుతున్నారు తల్లిదండ్రులు.



### అన్ని వర్గాల్లో ఇదే సమస్య :
ప్రస్తుతం అన్ని వర్గాల్లోనూ పెళ్లికాని ప్రసాదుల సంఖ్య అధికమవుతోంది. గతంలో ఆడపిల్ల ఇంట్లో ఉంటే గుండెల మీద కుంపటి అనుకునేవారు. పెళ్లి కుమారుడికి కట్నకానుకలు ఇవ్వడానికి అప్పు చేసేవారు. ఇప్పుడు ఇదంతా పూర్తిగా మారిపోయింది. కట్నం మాట దేవుడెరుగు, అమ్మాయి వివాహం చేసుకోవడానికి ఒప్పుకుంటే చాలు అని అనుకుంటున్నారు చాలా మంది యువకులు. ప్రస్తుతం పెళ్లి విషయంలో సామాజికంగా చాలా మార్పులు వచ్చాయి. ఈ దశాబ్దంలో అన్ని వర్గాల్లోనూ అమ్మాయిల కొరత కనిపిస్తోంది. గతంలో కుటుంబ పెద్దలు చూసిన సంబంధాన్ని మారు మాట్లాడకుండా అమ్మాయిలు పెళ్లి చేసుకునే వారు. ఆడబిడ్డ అభిప్రాయాన్ని అంతగా పట్టించుకునే పరిస్థితి ఉండేది కాదు. ప్రస్తుతం యువతరం తమ మనోభావాలకు అనుగుణంగా జీవిత భాగస్వామిని ఎంచుకుంటున్నారు.

### సొంతిల్లు, ఉద్యోగం ఉండాల్సిందే...:
ఒకప్పుడు కలల రాకుమారి కోసం వచ్చిన సంబంధానికల్లా వంక పెట్టేవారు అబ్బాయిలు. ఇప్పుడు పరిస్థితి తారుమారయ్యింది. అబ్బాయి బాగుండాలి. మంచి వ్యాపారం లేదా ఉద్యోగం చేసైనా రెండు చేతులా సంపాదించాలి. సొంత ఇల్లు తప్పనిసరి. చిన్న కుటుంబమై ఉండాలి. ఇలా అమ్మాయిల కోరికలతో పెళ్లికాని ప్రసాదుల సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతోంది.

### జీవితంలో మంచిగా స్థిరపడాలని..:
జీవితంలో స్థిరపడాలి. మంచి ఉద్యోగంలో చేరాలి. ఆర్థికంగా ఎదగాలి. అనే వెంపర్లాటలో యువత వివాహాన్ని వాయిదా వేస్తోంది. 30 సంవత్సరాలు దాటాక సరైన జోడీ దొరక్క చాలా మంది ఒంటరిగా మిగిలిపోతున్నారు. మగ వారిలో ఈ సమస్య ఎక్కువగా ఉంది. మేడ్చల్ మండలానికి చెందిన ఓ యువకుడు డబ్బులు బాగా సంపాదించాలని మంచి బిజినెస్ చేయాలని వివాహం చేసుకోలేదు. అతను ఆర్థికంగా బాగానే ఎదిగాడు. వయసు 38కి చేరువైంది. ఆ సామాజిక వర్గంలో పిల్లను ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. వేరే సామాజిక వర్గం అమ్మాయిని చేసుకోవాలని మిత్రులు సూచించినా ఇంట్లో పట్టింపులు ఎక్కువ. ఎవరో ఒకరు దొరక్కపోతారా అని వేచి చూశాడు. కానీ ఎవరూ దొరకలేదు. ప్రస్తుతం అతని వయసు 40కు చేరింది. ఇప్పుడు ఏ సామాజిక వర్గం అయినా ఫర్వాలేదనే స్థాయికి వచ్చేశాడు.

### ఒకప్పుడు ఇలా..:
ఒకప్పుడు పెళ్లిళ్లు ఇరువైపుల పెద్దలు ఈడు జోడు, స్థాయిలు చూసుకుని చక్కగా కుదర్చుకునేవారు. ఈజీగా పిల్లలకు ముడిపెట్టేసేవారు. హైరానా పడేవారు కాదు. కానీ ఇప్పుడు పెళ్లి అనే రెండుక్షరాల పదమే భయానకం అనేలా హడలెత్తిస్తోంది. ఒకప్పుడు మా అబ్బాయి ఈ ఉద్యోగం చేస్తున్నాడు. కట్నం ఇంత అని డిమాండ్ చేసే నోళ్లు కాస్త తడబడుతున్నారు. అమ్మాయినిస్తే అదే పదివేలు అనే పరిస్థితికి వచ్చేశారు.

### ఎందుకిలా.. అంటే...:
పెరుగుతున్న టెక్నాలజీ మనకు విజ్ఞానం ఇస్తోందో లేదో చెప్పలేకపోతున్నా... బంధాలను కాలరాసుకునేఅజ్ఞానాన్ని సముపార్జిస్తున్నాం అని కచ్చితంగా చెప్పొచ్చు. ఈ టెక్నాలజీ సాయంతోనే కడుపులో ఉంది ఆడపిల్ల ? మగపిల్ల..? అని ముందుగా తెలుసుకుని వాళ్లని భూమ్మీద పడనీయకుండా చేశాం. దీంతో ఆడపిల్లల సంఖ్య



తగ్గిపోయింది. అదే నేటి ఈ దుస్థితికి కారణం కూడా. అందువల్లే పిల్లనిచ్చేవాళ్లు దొరకడం లేదని చెప్పొచ్చని పలువురు అంటున్నారు ఇది మంచి శుభపరిణామమే కానీ.. దీన్నే చూసుకుని ఆడిపిల్లల తల్లిదండ్రులు అంచనాలు ఓ రేంజ్ కి వెళ్లిపోతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే 'గొప్ప' కాస్తా ఇగోగా మారిపోయింది.

### పెరుగుతున్న ఆహం....:
మా అమ్మాయి మీ అబ్బాయికి తక్కువ కాదు అనేస్థితికి వచ్చేసింది. అణుకువకు తిలోదకాలు ఇచ్చి 'ఆహం' తలెకెక్కించుకుంటున్నారు. అంటే విద్యావంతులుగా మారుతున్నప్పుడు తక్కువ ఎక్కువలకు చోటిస్తే.. అది చివరకు ఏ స్థాయికి తీసుకొస్తుందో ఊహించలేం. ఇక్కడ సరిజోడికి తావివ్వకపోయినా.. కనీసం ఒక్కటవ్వనున్న జంట ఇష్టాలకు ప్రాధాన్యత, వారి ఫైనాన్షియల్ స్థితి చూస్తే బాగుండు. కానీ అంతకు మించి అంటున్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు జస్ట్ 25 నుంచి 30 ఏళ్లలోపు ఏ మగపిల్లవాడైనా.. మహా అయితే రూ.30-50 వేలు లేదా రూ.లక్షలోపు సంపాదించగలరు. ఎక్కడో మహా ఇంటిలిజెంట్స్ లక్షల్లో వేతనాలు అందుకోగలరు.

### వివాహబంధం ఎంతో గొప్పది...:



**ప్రభాకర్ పంతులు, వివాహ పురోహితులు, మేడ్చల్**

మన వివాహ వ్యవస్థ గొప్పది. పెళ్లి అనేది జన్మజన్మల బంధమే కాకుండా ఇది మూడుముళ్ల బంధం అని పెద్దలు అన్నారు. పెళ్లి బంధం ఎన్ని రోజులకైనా భార్యాభర్తలు అనే గొప్ప బంధం దేవుడు ఇచ్చిన వరం. పెళ్లిని కాస్త వ్యాపారంగా మార్చుకోవద్దు. జీవితం అనేది ఎంతో విలువైనది. ఏ రోజు ఎవరుంటారో తెలియని స్థితి. ఉన్నన్ని రోజులు సంతోషంగా హాయిగా ఉండేలా వర్తమానానికి విలువ ఇద్దాం. పెద్దలు ఆలోచన తీరు మార్చుకోండి. వయస్సు దాటక ముందే పిల్లలకు పెళ్లిచేసి హాయిగా ఉండండి.

## బీజేఎంసీలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలి

### – కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 17): వర్షాకాలం సమీపిస్తున్న క్రమంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్రను ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బీజేఎంసీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. పేరుకుపోయిన చెత్త, బురద అడ్డంకులకు కారణమవుతుందన్నారు. దీని వల్ల నీరు రోడ్ల మీదకు పొంగి పొర్లడం, దుర్వాసనలు, దోమల వృద్ధికి దారి తీస్తుందన్నారు. ముందస్తుగా శుభ్రపరచడం వల్ల నీటి ప్రవాహం సజావుగా ఉంటుందన్నారు. ఆరోగ్య ప్రమాదాలను నివారిస్తుందని, పరిశుభ్రమైన వాతావరణాన్ని ఇస్తుందని వివరించారు. కార్పోరేషన్ కమిషనర్ త్వరలో పూడికతీత పని చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీఎఫ్ సభ్యులు వినయ్‌రెడ్డి, నదీమ్, నరేందర్‌బాబు, హరీష్ గౌడ్, నవీన్, మహేందర్‌రెడ్డి, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## పేద యువతి వివాహానికి అండగా నిలిచిన జీ.స్వరూప నాగేష్ యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 17): నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలో పేదలకు అండగా ఉంటానని మాజీ సర్పంచ్ జీ.స్వరూప నాగేష్ యాదవ్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీకి చెందిన పోచమ్మ మనుమరాలి వివాహానికి రూ.21 వేల ఆర్థిక సాయాన్ని మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా స్వరూప నాగేష్ యాదవ్ మాట్లాడుతూ.. పేదలకు తన వంతుగా అండగా నిలుస్తున్నట్లు వివరించారు. పేదల కళ్లల్లో సంతోషం చూసేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ ర్భిణీలకు మెడికల్ కిట్ల పంపిణీ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 17): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో శనివారం తలకొండపల్లి మాజీ జడ్‌పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాఆర్కపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీ కర్నాటి లావణ్యకు మెడికల్ కిట్టును అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గర్భిణీతో పాటు వారికి పుట్టబోయే బిడ్డ ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని తన ట్రస్ట్ ద్వారా ఉచితంగా మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుద్ధపల్లి మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య, గిరికొత్తపల్లి మాజీ ఎంపిటిసి బంగారు సరితబ్రహ్మంగౌడ్, ఆర్కపల్లి మాజీ వార్డుసభ్యులు ఏర్పుల శివలింగం, ఆర్కపల్లి బిఆర్ఎస్ గ్రామాధ్యక్షులు జమీల్, నాయకులు యాచారం శంకర్‌గౌడ్, చెన్నకేశవులు, వంశీ, దార్ల గణేష్, బండ మల్లేష్, కొమ్ము శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిభావంతో మానసిక ప్రశాంతత – కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్





ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ ( మే 17): నేటి సమాజంలో తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాడని, భక్తిభావం కలిగి ఉంటే మానసికంగా ప్రశాంతంగా ఉంటారని కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వెలిజర్ల గ్రామంలో వెలిసిన శివాలయం, రామాలయం ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. మానవుడు మన ధర్మాన్ని పాటిస్తూ ముందుకు సాగితే మానసికంగా బలంగా తయారవుతాడని, తద్వారా మానసిక ఒత్తిడిని జయిస్తాడన్నారు. అనంతరం ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మన్నె కవిత నారాయణ, లక్ష్మణ్‌నాయక్, వీరేశంగుప్త, అశోక్‌రెడ్డి, సుజీవన్, రంగయ్యగౌడ్, పిల్లి శేఖర్, రవిగౌడ్, నగరం శ్రీను, శ్రీనివాస్‌యాదవ్, రాఘవేందర్‌రెడ్డి, పాపయ్యయాదవ్, విష్ణుగౌడ్, రవి, సంతోష్‌నాయక్, శేఖర్, రఘుగౌడ్, శివరాజ్‌గౌడ్, రాందాస్, వెంకటేష్, మహేష్‌గౌడ్, మహిపాల్, శివ, గుండు అశోక్, పాల్గొన్నారు.

## భారత రాష్ట్ర సమితి హయాంలో జరిగిన అభివృద్ధి ఇప్పటి అభివృద్ధి బేరీజు వేద్దామా...కాంగ్రెసు నాయకులు

▸▸ గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ▸▸ బిఆర్ఎస్ నాయకులందరూ మీరు ఏ పార్టీలో నుంచి వచ్చారో తెలుసుకోండి ఖబర్దార్..



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 17): భారత రాష్ట్ర సమితి హయాంలో ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేద్దామా అని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కార్యగారి శ్రీధర్, నవారు మల్లారెడ్డి తోపాటు గడ్డన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ బొయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించారు. వాళ్లు మీడియాతో మాట్లాడుతూ... భారత రాష్ట్రపతి నాయకులు శుక్రవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా ప్రభుత్వాన్ని కొనసాగిస్తుందని గతంలో మంత్రులకు ముఖ్యమంత్రిని కలిసే అవకాశం లేకుండేనని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని అన్నారు. ఎవరు అధికారంలో ఉన్న ప్రజలకు మేలు చేయడం ముఖ్యమని విపరీతంగా ఇంటి పన్నులు వాటర్ టాక్స్‌తో ప్రజలను ఇబ్బంది పెట్టిన ప్రభుత్వం భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కాదా అని విమర్శించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఎన్నో అభివృద్ధి పనులతో హోం శాఖ మంత్రి పదవిని కట్టబెట్టి చేవెళ్ల చెల్లెమ్మ గా పిలిపించుకున్న సబితమ్మ పార్టీ మారడం వాస్తవం కాదా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మహిళలకు ఫ్రీ బస్సు గ్యాస్ 500 కు విద్యుత్తు 200 యూనిట్లులో ఫ్రీ యువతకు ఉద్యోగాలు పేద ప్రజలకు సన్నబియ్యం అందుతున్నాయని ఇది వాస్తవం కాదా ఇది కళ్ళకు కట్టిన నిజం కాదా అని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాలు కలిగాయని వీటి గురించి ఎప్పుడైనా భారత రాష్ట్ర సమితి ఆలోచించిన అని ప్రశ్నించారు. గోవర్ధన్ రెడ్డి తో పాటు జంగయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు క్యారగారి శ్రీధర్, గట్టు బాలకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి బహిరంగసభకు యూత్ కాంగ్రెస్ శ్రేణులంతా తరలిరావాలి



▸▸ ఈ నెల 19న అమ్రాబాద్ మండలం మాచారంలో సిఎం రేవంత్‌రెడ్డి భారీ బహిరంగసభ

▸▸ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి ఆధ్వర్యంలో బహిరంగసభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల యూత్ కాంగ్రె శ్రేణులంతా తరలిరావాలి : యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు దళపతిగౌడ్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 17): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అట్టడుగువర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన, చెంచు, ఆదివాసిల అభ్యున్నతిని కాంక్షించి ఈనెల 19న నాగర్‌కర్నూల్ పార్లమెంటు పరిధిలోని అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం ఏజెన్సీ గ్రామాల్లో ముఖ్యమంత్రిచే ఇందిరా సౌర గిరిజన వికాసం పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు శనివారం మాడ్గుల మండలం ఇర్విన్‌లో దళపతిగౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మాచారంలో ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు భారీ బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగసభకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ శ్రేణులంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని దళపతిగౌడ్ కోరారు.

## కుల్కచర్ల నూతన ఎస్ఐని సన్మానించిన

# కాంగ్రెస్ పార్టీ నాయకులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 17) కుల్కచర్ల మండలానికి నూతనగా విచ్చేసిన ఎస్ఐ




రమేష్ నీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శాంతి భద్రత పరిరక్షణలో తనదైన శైలిలో కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాంచందర్ నాయక్, బిసి సెల్ మండల అధ్యక్షుడు మహేష్ ముదిరాజ్, ఎస్టీ సెల్ నాయకులు వినోద్ కుమార్, బాసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 17)


ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దళిత సంఘం నాయకులు

ఇటీవల నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే ఐజేయు కుల్కచర్ల మండల ప్రింట్ మీడియా కార్యవర్గ సభ్యులను పిఎస్ హెచ్ ఎం ఎ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు తుప్పలి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పాండు, ప్రధాన కార్యదర్శి చందు, ఉపాధ్యక్షుడు రమేష్, గౌరవ అధ్యక్షుడు మోర శ్రీనివాస్, కోశాధికారి జి.గణేష్, కార్యదర్శి టి.అరవింద్, పాత్రికేయులు విజయ్, వినోద్ కుమార్ తదితరులను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల మాజీ ప్రధాన కార్యదర్శి బైండ్ల బాలకృష్ణ రావు, ఎంఆర్పిఎస్ జిల్లా నాయకుడు ఎన్ వెంకట్రాములు, దళిత సంఘం కోశాధికారి ఎస్.చుక్కయ్య, దళిత సంఘం మాజీ అధ్యక్షుడు జె.వెంకటయ్య, స్వేరో సర్కిల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాల్వీడ్ వెంకట్, కార్యదర్శి ఎస్ రవి కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలి: ఎమ్మెల్యే మల్లారెడ్డి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 17):
యువత స్వయం ఉపాధిని ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఔషపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మహా మోటార్స్ మల్టీ బ్రాండ్ కార్ సర్వీస్ సెంటర్ ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. యువకులు స్వయం ఉపాధి పై దృష్టి సారించి, ఎవరికి నచ్చిన రంగాన్ని వారు ఎంచుకొని ఆర్థికంగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంద సంజీవరెడ్డి, ఎఫ్ఎస్ సిఎస్ మాజీ చైర్మన్ డొంకెని బిక్షపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఐలయ్య యాదవ్, నాయకులు రమేష్, జగన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, శివశంకర్, పులేందర్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, నాగరాజు, సర్వీస్ సెంటర్ యజమానులు కందగట్ల దయాకర్ రెడ్డి, జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

## అవుషాపూర్ లో బస్సు షెల్టర్ కు భూమి పూజ

ఘట్‌కేసర్, లమేజర్ న్యూస్(మే, 17):
ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్ లో బస్సు షెల్టర్ నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి భువనగిరి వైపు ప్రయాణికుల సౌకర్యార్థం స్థానిక బిఆర్ఎస్ అధ్యక్షుడు కొట్టి శ్రీకాంత్ రెడ్డి తన సొంత ఖర్చుతో నిర్మించనున్న బస్సు షెల్టర్ నిర్మాణ పనులకు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి ఎఫ్ఎస్ సిఎస్ మాజీ చైర్మన్ బిక్షపతి గౌడ్ చేతుల మీదుగా టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఉపసర్పంచ్ ఐలయ్య యాదవ్, మాజీ వార్డు సభ్యులు బొడిగె శ్రీనివాస్ గౌడ్, కొలిచేలిమే వీరేశం, నాయకులు ముద్దం లక్ష్మణ్ యాదవ్, డొంకెని మధుగౌడ్, కవాడి పూలెందర్ రెడ్డి, నాగరాజు చారీ, నవీన్ యాదవ్, సుధాకర్ రెడ్డి, భాను యాదవ్, వేణు, ప్రభు, చిన్న యాదవ్, కరీం,నిఖిల్, శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణ డీలర్ లకు డీబీటీ యంత్రాల పంపిణీ

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 17):



కొడంగల్ మండలంలోని పర్సాపూర్ గ్రామ రైతు వేదికలో ఎరువుల దుకాణ డీలర్లకు డైరెక్ట్ బెనిఫిట్స్ ట్రాన్స్ఫర్ (డీబీటీ ) యంత్రాలను పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్మెన్ కటకం శివ కుమార్ గుప్త ఆధ్వర్యంలో శనివారం కొడంగల్ నియోజకవర్గంలోని 90 మంది డీలర్ లకు కోరమండల్ ప్రతినిధులు శ్రీకాంత్, రమేశ్ అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఈవోలు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ కార్యకర్తకు జాతీయ కో-ఆర్డినేటర్ పరామర్శ

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 17):



కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూర్ మండలం నందిపాడ్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ కార్యకర్త శివరాజ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో శనివారం యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ కృష్ణం రాజు గ్రామానికి చేరుకొని శివ రాజ్ ను పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఆయన ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్, మద్దూరు మండల అధ్యక్షుడు నరేష్ యాదవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టిన లావణ్య

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(మే 17) :



ఘట్‌కేసర్ మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించిన ఎం.డి బాసిత్ బధిలీపై జడ్చర్లకు వెళ్ళగా అక్కడ విధులు నిర్వహించిన లావణ్య శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఘట్‌కేసర్ లో ఘనంగా బొడ్రాయి పున:ప్రతిష్ట.....

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 17):



ఘట్‌కేసర్ లో బొడ్రాయి పున:ప్రతిష్ట శనివారం వైభవంగా జరిగింది. వేద పండితుల చేతుల మీదుగా క్రతువు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ ఈటెల, ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, ముల్లి పావని జంగయ్య యాదవ్, పలుగుల మాధవరెడ్డి పూజల్లో పాల్గొనగా వీరిని ఉత్సవ కమిటీ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబురామేశ్వర దేవాలయంలో... డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి అన్నధానం





పెద్దేముల్,మేజర్ న్యూస్ ( మే 17):పెద్దేముల్ మండల తట్టెపల్లి అంబురామేశ్వర దేవాలయం వద్ద శనివారం డీసీసీబీ మాజీ చైర్మన్, తట్టెపల్లి పీఏసీఎస్ చైర్మన్ పి. లక్ష్మారెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ నెల 1 నుండి 22వ తేది వరకు అంబురావేశ్వర దేవాలయం వద్ద జరుగు సప్తభజన సందర్భంగా తాను భక్తులకు అన్న ధాన కార్యక్రమం నిర్వహించాలని చెప్పడంతో శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులతో కలసి చేయడం జరిగిందని చైర్మన్ లక్ష్మారెడ్డి తెలియచేశారు. పెద్దేముల్‌తో పాటు తట్టెపల్లి, అడ్కిచెర్ల, మంబాపూర్, మారేపల్లి, జనగాం, బండమీదిపల్లి, నాగులపల్లి, గోపాల్‌పూర్, రుద్రారం, ఇందూరుతో పాటు పలు గ్రామాల భక్తులు పాల్గోనటం జరిగిందన్నారు. ప్రతి ఏటా అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు తెలియచేశారు. అన్ని ధానంలో కన్న అన్నధానం గోప్పదని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవ్యాది గోపాల్‌రెడ్డి, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, పెద్దేముల్ మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, తట్టెపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఆంజప్ప, సీఈఓ రాజమౌళి, డీసీసీబీ మాజీ డైరక్టర్ నారాయణగౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు కోమ్ము గోపాల్‌రెడ్డి, శంకర్‌నాయక్, విద్యాసాగర్, పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ కోహీర్ రవి శంకర్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు దాసరి నర్సిములు, రుద్రారం ఆంజిల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కిరణ్, శ్రీనివాస్‌రెడ్డి, తట్టెపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు నర్సిములు, డీలర్ ఆంజి, ఆంజప్ప , నాయకులు బోల్లం బిచ్చిరెడ్డి, వెంకటరెడ్డి,క్రిష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి, కందనెల్లి రాజుతో పాటు పాల్గోన్నారు.

## స్కూల్ ప్రారంభనాటికి పాఠ్య పుస్తకాలు అందుబాటులో ఉంటాయి : మండల విద్యాధికారి కస్నానాయక్



మహే శ్వరం,మేజర్‌న్యూస్(మే17): జూన్ 12 స్కూల్ ప్రారంభ నాటికి పాఠ్యపుస్తుకాలు అందబాటులో ఉంటాయని మహేశ్వరం విద్యాధికారి కస్నా నాయక్ తెలిపారు.శనివారం మండల విద్యవనరుల కేంద్రానికి మొదటి విడుతలో భాగంగా 26131 పుస్తుకాలు వచ్చాయి.ఈ సందర్భంగా కస్నా నాయక్ మాట్లాడుతూ..స్కూల్ ప్రారంభవరకు అన్ని పాఠశాలలకు అన్ని పుస్తకాలు అందిస్తామని తెలిపారు.

# 17వ డివిజన్లో గల డ్రైనేజీ వర్షపు నీటి సమస్యలను నివారించండి

## భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 17): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ 17 వార్డులో గల డ్రైనేజీ వర్షపు నీటి సమస్యను పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లేకపోవడంతో మున్సిపల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. బాలాపూర్ లోని సాయి హోమ్స్ కాలనీ వార్డు నెంబర్ 17 లో వర్షపు నీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సాయి హోమ్స్ కాలనీలోని సగభాగం బాలాపూర్ డ్రైనేజీ వర్షపు నీటితో డ్రైనేజీ ప్రవహించి ఆహార ఇతర వస్తువులు తడిసి పాడవుతున్నాయని తెలిపారు. ప్రజలు ఇళ్లలో ఉండ లేక పోతున్నారని కావున పై ప్రాంతం నుండి వచ్చే డ్రైనేజీ వర్షపు నీటిని పరి ష్కారం కొరకు 22 ఇంచుల జాలి మ్యాన్ హోల్ ను వెంటనే ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ వినతి పత్రంలో సంతకాలు చేసిన వారిలో రాముడి శేఖర్ రెడ్డి సుధాకర్, నారాయణ, కాలనీవాసులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికి సహకరించండి...

## కాంగ్రెస్ నాయకులు ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 17): పట్టణ మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి కలిసి నంది హిల్స్ కాలనీలో ఇంకా మిగిలి ఉన్న అండర్ డ్రైనేజీ రోడ్లు పార్కులో అభివృద్ధి పరచుటకు ఎస్టిమేషన్స్ తయారు చేయించి తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నంది హిల్స్ లో అండర్ డ్రైనేజ్ పనులను పూర్తిచేయాలని ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫేస్ 1 అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. కృష్ణారెడ్డి మట్టా సత్యనారాయణ గౌడ్ ఫేస్ రెండు అధ్యక్షులు పులిపలుపుల ఆనందం రవీందర్ నాయక్ సురేష్ మిడిల్ కాలనీ ఫౌండర్ సూర్యనారాయణ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి శ్రీనివాసులు కలిసి విజ్ఞాపన పత్రం ఇచ్చారు. దీనికి స్పందిస్తూ చల్లా నరసింహారెడ్డి కాలనీలోని మొత్తం సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# పాఠశాల భవనాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తేవాలి

## రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళికీ విజ్ఞప్తి చేసిన మాజీ మేయర్ పారిజాత



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 17): పాఠశాల నిర్మాణం త్వరగా పూర్తిచేసి రానున్న విద్య సంవత్సరానికి అందుబాటులోకి తేవాలని రిటైర్డ్ ఐఏఎస్ మురళికి విజ్ఞప్తి చేసిన మాజీ మేయర్. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కేంద్రంలో విద్యార్థులకు అందుబాటులో ఉండాలని పాఠశాల నిర్మాణం చేపట్టిన అది ఇంకా పూర్తి కాకపోవడంతో త్వరగా పూర్తి చేసి రానున్న విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళికీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. సానుకులంగా స్పందించి అతి తొందరలో నిర్మాణం పూర్తి చేసేటట్లు చూస్తానని తెలిపారు. విద్యా కమిషన్ సభ్యులు జోష్న శివారెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం కూడా అందజేశారు.

# లింగమయ్యగుట్ట వద్ద నేడు అన్నప్రసాద కార్యక్రమం

## ★మాజీ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 17): నాదర్గుల్ గ్రామంలో స్వయంభుగా వెలిసినటువంటి లింగమయ్య గుట్టలోని స్వామి ఆలయంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించబడుతుందినీ 9వ డివిజన్ మాజీ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్గుల్ భక్తాగ్రేసర్లకు వివిధ కాలనీవాసులకు వివిధ గ్రామస్తులకు మనస్ఫూర్తిగా విజ్ఞప్తి. బడంగ్ పేట్ నాదర్గుల్ గ్రామంలో లింగమయ్య గుట్ట వద్ద ఆదివారం నాడు గూడూరు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నాదర్గుల్ కార్పొరేషన్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. కావున గ్రామ ప్రజలు పరిసర కాలనీవాసులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాలు విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

# ఒంటెద్దుపోకడాలు పోత్తున్న మార్కెట్ కమిటీ చైర్మెన్

## –పాలకవర్గానికి సమాచారం ఇవ్వకుండా తీర్మాణాలు –శనివారం జరిగిన పాలకవర్గ సమావేశానికి 8మంది డైరెక్టర్లు డుమ్మా

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 17) ః చేవెళ్ల వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్ ఒంటెద్దు పోకడాలు పోతున్నాడని, పాలకవర్గానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం డైరెక్టర్లు తుమ్మలపల్లి జనార్దన్, పడాల లలితరాములు, సత్తయ్య, నరేందర్, యాదిరెడ్డి,హనిఫ్, మల్లేష్, ఘనాపురం యాదయ్యలు చైర్మెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మూడు నెలలకు జరిగే పాలకవర్గ సమావేశానికి డైరెక్టర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సమావేశం నిర్వహించడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. పనులు, అభివృద్ధి విషయంలో పాలకవర్గంతో ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా మార్కెట్ కమిటీ కార్యదర్శితో కలిసి తీర్మాణాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ పాలకవర్గాన్ని పట్టించుకోకుండా స్వంత నిర్ణయాలతో ఒంటెద్దుపోకడాలు పోతున్నారని, శనివారం జరిగిన సమావేశానికి 8మంది డైరెక్టర్లు హాజరు కాకుండా తీర్మాణాలు చేయడంతో పాలకవర్గం చైర్మెన్‌పై మండిపడ్డారు. తాము పేరుకే డైరెక్టర్లమేనని, మార్కెట్ కమిటీలో తమకు ఎలాంటి గౌరవం లేదన్నారు. చైర్మెన్ అందరిని కలుపుకుని పనిచేయకుంటే పాలకవర్గానికి రాజీనామా చేస్తామని హెచ్చరించారు. రైతులకు సేవచేసేందుకు ఎంతో ఆశతో డైరెక్టర్ పదవీకి నియమితులైతే పాలకవర్గంలో తమను పట్టించుకోకుంటే రైతులకు ఎలా న్యాయం చేస్తామని ప్రశ్నించారు.

### వన మహోత్సవానికి

# నర్సరీలు సిద్ధం

**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 17):**

కొడంగల్ మండలంలో వన మహోత్సవానికి నర్సరీలు సిద్ధం అయ్యాయి. మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో 25 నర్సరీలను ఏర్పాటు చేశారు. చిన్న, పెద్ద గ్రామ పంచాయతీలను కలిపి ఒక్కొక్క నర్సరీలో 5 నుంచి 8 వేల మొక్కలను పెంచారు. ఇందులో భాగంగా ఈ ఏడాది వన మహోత్సవానికి ప్రతీ నర్సరీ సిద్ధంగా ఉంది. వన మహోత్సవానికి అధికార యంత్రాంగం సమాయత్తం అవుతుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతీ గ్రామంలో 40 వేల మొక్కలు నాటేందుకు మొదటిసారి నర్సరీలను ఏర్పాటు చేసింది. అనంతరం 20వేలు, 15వేలు, 10వేల మొక్కలను ఆయా గ్రామాల్లో నాటారు. ప్రస్తుతం ప్రతీ గ్రామంలో మొక్కలను నాటేందుకు సిద్ధం చేశారు. గత ప్రభుత్వం హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు రోడ్డుకు ఇరువైపులాతో పాటు గ్రామాల్లో పచ్చదనం సంతరించుకుంది. నీడను ఇచ్చే చెట్లు ప్రస్తుతం వేసవికాలం కావడంతో ఎంతో ఉపయోగపడుతున్నాయని ప్రజలు అంటున్నారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో అక్టోబర్ మొదటి వారం నుంచి మొక్కల పెంపకాన్ని ప్రారంభించారు. వర్షాకాలం ప్రారంభం కాగానే వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటేందుకు సన్నద్ధమవుతుందన్నారు. అందుకు సరిపడే 25 నర్సరీల్లో మొక్కలను నాటేందుకు సిద్ధం చేశారు. మండలంలో ఉపాధి హామీ కింద 25 నర్సరీలను ప్రారంభించారు. ఎండవేడిని దృష్టిలో ఉంచుకొని మొక్కలు ఎండిపోకుండా గ్రీన్ నెట్లను ఏర్పాటు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఆయా గ్రామాల్లోని నర్సరీల్లో జామ, గుల్మోర్, టెక్మా, మునగ, వేప, నిమ్మ తదితర మొక్కలను పెంచుతున్నారు.



లక్ష్మిపల్లి గ్రామంలోని నర్సరీ



పర్సాపూర్ గ్రామ నర్సరీలో మొక్కలు



చిట్లపల్లి గ్రామ నర్సరీలో మొక్కలు

#### మండలంలోని 25 నర్సరీలు సిద్ధంగా ఉన్నాయి

**– ఉషశ్రీ, ఎంపీడీవో, కొడంగల్**



వన మహోత్సవానికి మండలంలోని 25 నర్సరీలు సిద్ధంగా ఉన్నాయి. వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఒక్కో నర్సరీలో 5 నుంచి 8వేల మేర మొక్కలను పెం చుతున్నారు. నాటిన ప్రతి మొక్కను రక్షించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. మండల ప్రజలు వన మహోత్సవానికి సహకరించాలి.

### ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అర్హులకే ప్రాధాన్యత.....



సమావేశంలో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి రాజేష్ గౌడ్

**కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 17):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో అర్హులైన వారికే ప్రాధాన్యత ఉంటుందని వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, మండల ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్ లు అన్నారు. శనివారం మండలంలోని నేదునూరు గ్రామములో పంచాయతీ కార్యదర్శి రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీలతో మొదటి విడతలో 111 మంజూరైన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ డైరెక్టర్లు ఏ. బాలయ్య, జి. సంజీవరెడ్డి, వి మంజుల, ఎన్ నాగరాజు, గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్, మైనార్టీ అధ్యక్షులు ఎండి. పర్వేజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి .బాబు, ఏ దర్శన్, ఎండి. అజారుద్దీన్, మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి.....

**◆మాజీ ఉప సర్పంచ్ పల్స వెంకటేష్ గౌడ్**

**కందుకూరు, మేజర్ న్యూస్ (మే 17):**

క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని మాజీ ఉపసర్పంచ్ పల్స వెంకటేష్ గౌడ్ అన్నారు. మండలంలోని బైరాగి గూడలో (బీపీఎల్) క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ -3 శనివారంతో విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత చెడు మార్గంలో వెళ్లకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఫైనల్లో విజేతగా నిలిచిన ఎస్ ఆర్ హెచ్ టీంకు సయ్యద్ ఇమ్రాన్ 15 వేల నగదు తో పాటు షీల్డ్ అందించగా, ద్వితీయ స్థానంలో నిలిచిన ముంబై ఇండియన్స్ టీంకు పల్స వెంకటేష్ గౌడ్ (శ్రీ నీ గ్రూప్స్) 10 వేల రూపాయల నగదుతో పాటు షీల్డ్ లు అందించారు. పి. బాబు, జి. బాబు, పి. కృష్ణ, పి. శివ, జి. నరసింహ, పి. నాగార్జున, జి. భగవంతు, ఎం సోను, ఏ బెనర్జీ, జి. కిరణ్, పి శ్రీనాథ్, కే. శ్రీకాంత్, వై. సందీప్ తదితరులు పాల్గొన్నారు.



### నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించిన వారిపై

# చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం....

**◆జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ హెచ్చరిక**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 17):**

నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వానకాల పంటల సంసిద్ధత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువుల సరఫరా, లభ్యత, టాస్క్ ఫోర్స్, అంతర్గత బృందాలు, నకిలీ విత్తనాల నిరోధన, నాణ్యత ప్రమాణాలపై వ్యవసాయ శాఖ, పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో నకిలీ విత్తనాలు,ఎరువులు విక్రయించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ, పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకిలీ విత్తనాలను అరికట్టడంలో ఎలాంటి ఒత్తిడీలకు లొంగకుండా తమ విధులను నిర్వహించాలని తెలిపారు. జిల్లా సరిహద్దుల్లో కూడా టాస్క్ ఫోర్స్ బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టుతుందని దీనికి అనుగుణంగా వ్యవసాయ రంగం వృద్ధిలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. వ్యవసాయ, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న 538 ఎరువులు, విత్తనాల విక్రయ దుకాణాలను ఎప్పటికపుడు అధికారులు తనిఖీలు చేపట్టాలని అధికారులకు ఆయన ఆదేశించారు. విత్తనాల నాణ్యతను పరిశీలించాలని ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ...నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై పిడి చట్టమును ప్రయోగించి చర్యలు తీసుకుంటామన్నారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు పంటలు కోల్పోవడంతో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని, రైతులను కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన తెలిపారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తున్నట్లు అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారిపై వెంటనే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, డిహెచ్ఎస్ఓ సత్తార్, వ్యవసాయ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.






# విద్యార్థులకు నాణ్యమైన విద్య- ఉద్యోగాలు కల్పించడంలో

# అనురాగ్ యూనివర్సిటీ తోడ్పాటు

## ◆సీఈఓ నీలిమ

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 17):** అనురాజ్ యూనివర్సిటీలో నాణ్యమైన విద్యను అందించడంతోపాటుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ విద్యార్థుల విజయాలకు తోడ్పాటు అందించడం జరుగుతుందని యూనివర్సిటీ సీఈవో నీలిమ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ అనురాగ్ యూనివర్సిటీలో అడ్మిషన్స్ కోసం 50 వేల మంది పరీక్ష రాయగా వారిలో మెరిట్ సాధించిన విద్యార్థులకు 6.5 కోట్ల విలువగలిగిన స్కాలర్ షిప్లు అందించడంతో పాటు అనురాగ్ సెట్ లో అర్హత పొంది, ఇంటర్మీడియట్లో 75 శాతం మార్కులు సాధించి యూనివర్సిటీలో అడ్మిషన్ తీసుకున్న వారికి ఉచిత ల్యాప్ టాప్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. గత 25





సంవత్సరాలుగా నాణ్యమైన విద్యను అందిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ విద్యార్థుల విజయాలకు తోడ్పాటు అందించడం జరుగుతుందని దీనికి తల్లిదండ్రుల సహకారం కూడ ఎంతో అవసరమని అన్నారు. అనురాగ్ యూనివర్సిటీలో ప్లేస్ మెంట్ తో పాటు విద్యార్థుల కు పాషన్ ఉన్నటువంటి స్పోర్ట్స్, ఆర్ట్స్, కల్చరల్స్ మరియు ఎంటర్ప్రైనర్స్ తయారు కావడానికి తర్ఫీదునిస్తామని తెలిపారు. విద్యార్థులు మార్కెటులో ఏ కోర్సుకు డిమాండ్ ఉన్నదని కాకుండా విద్యార్థికి ఏ కోర్సు సూటవుతుందో ఆ కోర్సు తీసుకున్నప్పుడే విద్యార్థులు విజయాలు సాధించగలరని అన్నారు. అనురాగ్ యూనివర్సిటీ రాబోవు కాలంలో అభివృద్ధి అయ్యే టెక్నాలజీలపై నిరంతరం తర్ఫీదునిస్తూ భవిష్యత్తులోన ఆవిష్కృతమయ్యే కొత్త ఉద్యోగాలకు విద్యార్థులను తయారు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి 10 ర్యాంకులు సాధించిన మొదటి ర్యాంక్ సాధించిన మల్లాది ఆధిత్య కృష్ణ, రెండవ ర్యాంక్ బి.శ్రావణి, మూడవ ర్యాంక్ సౌభాగ్య కుమార్, నాలుగవ ర్యాంక్ ఎం. సాహిణి, ఐదవ ర్యాంక్ రాపర్తి అభిలాష్, ఆరవ ర్యాంక్ దివ్యేష్ చిలువేరు, ఏడవ ర్యాంక్ కొమ్మిరిశెట్టి భవ్య, ఎనిమిదవ ర్యాంక్ ఎన్. వెంకట సాయి అశ్రిత్, తొమ్మిదవ ర్యాంక్ బి.సాయి దేదిత్య, పదవ ర్యాంక్ ఆర్. సాయి రోహిత్ రెడ్డి, విద్యార్థులకు శాలువాలు కప్పి మెమోంటోతో సత్కరించారు. అర్హత పొందిన విద్యార్థులందరికి మెరిట్ స్కాలర్ షిప్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలోఅనురాగ్ పల్లా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ స్ట్రాటజీ, వైస్ చాన్సలర్ అర్చణ మంత్రి, డాక్టర్ డి మనోహర్, డాక్టర్ సి. మల్లేశం, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామ్స్ డీన్ సికిందర్ బాబా, హెచడిలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# గని బ్యాగులు ఇవ్వడం లేదని కుస్మసముద్రం రైతుల ఆందోళన

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 17)**



ప్రధాన చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

వరి ధాన్యం సేకరణలో తమకు గన్ని బ్యాగులు ఇవ్వడం లేదని, కొనుగోలు కేంద్రంలో వేసిన ధాన్యానికి లారీలు రాక బిల్లులు చేయడంలేదంటూ రైతులు రొడ్డెక్కారు. శనివారం కుస్మసముద్రం గ్రామానికి చెందిన పలువురు రైతులు కుల్కచర్ల ప్రధాన చౌరస్తాలో బైఠాయించి ఆందోళన వ్యక్తం చేసి అనంతరం తహసీల్దార్ మురళీధరు వినతిపత్రాన్ని అందజేశారు. తమ గ్రామంలో రైతులకు సరిపడ సంచులు ఇవ్వడంలేదని ఇప్పటివరకు 3వేల సంచులు మాత్రమే ఇవ్వడం జరిగిందని కానీ గ్రామం మొత్తంలో 20వేల సంచులు అవసరమైన నేపథ్యంలో అధికారులు, నిర్వహాకులు నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని రైతులు పెర్కొన్నారు. కుల్కచర్ల ప్రధాన చౌరస్తాలో ఆందోళన వ్యక్తం చేసిన అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మురళీధరకు రైతులకు న్యాయం జరిగేలా చూడాలని వినతిపత్రాన్ని అందించారు. తమకు ఆర్థికంగా నష్టం జరగకుండా చూడాలని పలువురు రైతులు తహసీల్దార్ కాళ్ళు పట్టుకునేందుకు ప్రయత్నించి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, చెన్నయ్య, హెమ్లీబాయి తదితర రైతులు పాల్గొన్నారు.



తహసిల్దార్ కు వినతిపత్రం అందిస్తున్న రైతులు

# ఎదులాబాద్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీ ఈటెల...

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 17):** ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్ లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీ ఈటెల రాజేందర్ శనివారం మేడ్చల్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డితో కలిసి సందర్శించి తడిచిన ధాన్యాన్ని పరిశీలించి సంబంధిత ఉన్నత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు.



# అసంపూర్తి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి కృషి ....

## ◆ఏఎంసి వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి

**ఆమనగల్లు మేజర్ న్యూస్(మే17):** ఆమనగల్లులో అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆమనగల్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి చెప్పారు. శనివారం ఆయన ఆమనగల్లులో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ధాన్యం సేకరణ వివరాలను అధికారులతో సమీక్షించారు. అనంతరం అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రారంభించడంతో ప్రభుత్వానికి ఆదాయం పెరగడమే కాక వినియోగదారులకు కూరగాయలు, మాంసం, ఫిష్ మార్కెట్లు అందుబాటులోకి వచ్చి ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.



# పొలాలకు వెళ్లేందుకు బాట బందు చేశారు

## ◆ ఎం ఆర్ ఓ కి ఫిర్యాదు చేసిన నాగులాపల్లి గ్రామస్తులు

**పెద్దేముల్ మేజర్ న్యూస్ (మే17 ):** పొలాలకు వెళ్లే బాటను తమ గ్రామస్తులు బందు చేయడం తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నాగులాపల్లి గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ విషయమై శనివారం పెద్దేముల్ ఎం ఆర్ ఓ వినతి పత్రం అంధజేశారు. ఈ సందర్భంగా పలువు రైతులు మాట్లాడుతూ.. తమ గ్రామానికి చెందిన కోయిగంటి సాయిలు, సాయిని నాగిరెడ్డి పొలాల మధ్య నుండి కొన్ని సంవత్సరాలుగా పానాది ఉందని తెలిపారు. ఈ పానాది లేవని పట్టా ఉందన్నారు. వర్షాకాలం లో పొలాలకు వెళ్ళడానికి ఇబ్బందిఅవుతుందని తాము జె సి బి తో చదును చేసుకుందామంటే అడ్డు వస్తున్నారని తెలుపుతున్నారు. అధికారులు స్పందించి 20 మంది రైతులు యధావిధిగా వెళ్లేందుకు బాట కల్పించాలని తెలుపుతున్నారు. ఎం ఆర్ ఓ కి ఫిర్యాదు చేసిన వారిలో మహిపాల్ రెడ్డి, నాగి రెడ్డి, నారాయణ , రాజులు, రాఘవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు .



## అధికరక్త పోటు నియంత్రణకు జీవనశైలి

# మార్పే మూలచికిత్స

### ... జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సీ.ఉమా గౌరి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మే,17):** "హైపర్‌టెన్షన్ వంటి మౌనవ్యాధులను నియంత్రించాలంటే ప్రజలు తమ జీవనశైలిలో మార్పులు చేసుకోవడం అత్యవసరం" అని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సీ. ఉమా గౌరి తెలిపారు. ప్రపంచ హైపర్‌టెన్షన్(అధిక రక్తపోటు) దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఆహారంలో ఉప్పును తగ్గించడం, నియమిత వ్యాయామం, ధూమపానం మానడం, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం వంటి చర్యలు హైపర్‌టెన్షన్ నివారణకు కీలకమైనవి" అని పేర్కొన్నారు.

అనంతరం జిల్లా ఎన్సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మల్లేశ్వరి మాట్లాడుతూ, "హైపర్‌టెన్షన్ అనేది మౌనంగా వుండే జీవనశైలి వ్యాధి. దీన్ని సమయానికి గుర్తించి చికిత్స తీసుకోవడం ఎంతో అవసరం" అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీఈఏ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ గీతా, సహాయ సీఈఏ అధికారి డాక్టర్ వినోద్, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కౌశిక్, కుషాయిగూడ పీఏచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.అవగాహన ర్యాలీలో ఆశా వర్కర్లు, నర్సులు, వైద్య సిబ్బంది పాల్గొని ప్రజల్లో హైపర్‌టెన్షన్ పై చైతన్యం కలిగించారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ హరిప్రియ తనిఖీ

### నాణ్యత ప్రమాణాలతోనే ధాన్యం స్వీకరణ

### 48 గంటల్లో రైతుల ఖాతాల్లోకి నగదు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మే,17):** "తడిబారిన ధాన్యాన్ని ఏ కేంద్రంలోనూ స్వీకరించము. తేమ శాతం 17లోపు ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే రైతులు తీసుకురావాలి," అని అదనపు జిల్లా కలెక్టర్ హరిప్రియ స్పష్టం చేశారు శనివారం ఆమె జిల్లాలోని ఏదులాబాద్, మాదారం, కీసర ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, ధాన్యం రవాణా, రైతులకు అందుతున్న సదుపాయాలపై ఆమె సమీక్షించారు. ఆమెతో పాటు పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి, కీసర ఆర్డీవో కంచర్ల వెంకట ఉపేందర్ రెడ్డి, డీసీఎస్ శ్రీనివాస్ రెడ్డి, డీసీఓ వెంకట్ రెడ్డి తదితర అధికారులు ఉన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 951 మంది రైతుల నుంచి 5056.560 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో 4260.760 టన్నులను ఇప్పటికే రైస్ మిల్లులకు తరలించారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల వ్యవధిలో నగదు వారి ఖాతాల్లో జమ అవుతుందని అదనపు కలెక్టర్ హరిప్రియ తెలిపారు. ఓపిఎమ్మెస్ లో నమోదు అయిన 360 మంది రైతుల్లో 335 మందికి డబ్బులు జమ అయినట్టు పేర్కొన్నారు.తేమ 17 శాతంలోపు ఉంటేనే కొనుగోలురైతులు తేమ తక్కువగా ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. మట్టి, మలినాలు లేకుండా ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు. దీనిపై అవగాహన కల్పించేందుకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వాతావరణ సూచనల కోసం రైతులు వెదర్ ఫోర్కాస్ట్ యాప్ ఉపయోగించాలన్నారు. ధాన్యం తడిసచో కొనుగోలు చేయబోమని ఆమె స్పష్టం చేశారు. వడ్లు తడిపోకుండా రైతులు ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



**రవాణాకు వాహనాలు సిద్ధం**

పాడి కాంట్రాక్టర్లు సేకరించిన ధాన్యాన్ని వేగంగా రవాణా చేసేందుకు అదనపు వాహనాల కోసం ఆర్టీవో అధికారితో సమన్వయం జరుపుతున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ప్రతి రోజు 400 టన్నుల ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తున్నట్టు వివరించారు.

**వసతులపై దృష్టి**

కొనుగోలు కేంద్రాల్లో తార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ మీటర్లు అందుబాటులో ఉండేలా జిల్లామార్కెటింగ్ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. రైతులకు త్రాగునీరు, హమాలీల ఏర్పాటుతోపాటు ధాన్యం దింపే సమయంలో ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. కొనుగోలు అనంతరం ట్యాబ్ ద్వారా రైతుల వివరాలు తక్షణమే ఆన్లైన్‌లో నమోదు చేయాలన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్ వెంకటనర్సింహ రెడ్డి

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మే17):** మూడు చింతలపల్లి మండలం జగ్గంగూడ సంపన్ బోల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం మూడు చింతల పల్లి తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ధాన్యం తూకం, టాబ్ లో నమోదు, ధాన్యం తరలింపు, మిల్లులో ఆన్లోడింగ్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వరి ధాన్యం నిబంధనలు మేరకు కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్ లు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.



వివరాలు అడిగి తెలుసుకుంటున్న తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి

# ప్రజలకు రక్షణగా నందనవనంలో పోలీస్ ఔట్ పోస్ట్ అవసరం

## ప్రభుత్వ స్థలాల కబ్జాను అరికడదాం : మధుయాష్కీ గౌడ్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :నందనవనంలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయించి స్థానికులకు రక్షణ పరంగా ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామని, ఇందుకు రాచకొండ పోలీస్ కమిషనర్ తో మాట్లాడుతానని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. హస్తినాపురం డివిజన్లోని పలు కాలనీలలో శనివారం మధుయాష్కీ పర్యటించారు. జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్, కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ లతో కలిసి నందనవనం, భూపేష్ గుప్తా నగర్ కాలనీలలో సమస్యలు తెలుసుకున్నారు. నందనవనం బస్తీ లో శ్మశాన వాటిక లో అభివృద్ధి పనులు నిలిచిపోయి తీరును వివరించగా సమస్య పరిష్కరించి తొందరగా పనులు పూర్తి అయ్యేలా చూడాలని జెడ్సీ కి సూచించారు. భూపేష్ గుప్తా నగర్ ప్రభుత్వ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలని స్థానికులు కోరారు. ఈ సందర్భంగా వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు వచ్చి సమస్యలను వివరిస్తూ పరిష్కరించాలని వినతి పత్రాలను అందజేశారు. మధుయాష్కీ మాట్లాడుతూ స్థానికంగా యువత డ్రగ్స్ బారిన పడకుండా నివారించేందుకు కౌన్సిలింగ్ నిర్వహించి చర్యలు చేపడతామన్నారు. పోలీస్ ఔట్ పోస్టు ద్వారా మహిళలకు పూర్తి రక్షణ ఉంటుందన్నారు. ఖాళీ పార్క్ స్థలాలలో ఆట వస్తువులు, ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేసి పిల్లలకు, పెద్దలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తామన్నారు. వ్యాధులు ప్రబలకుండా వర్షాకాలంలోపు డ్రైనేజీ , వరద నీటి, శానిటేషన్ తదితర అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. అక్కడక్కడ కొంత శానిటేషన్ సమస్యలు కనిపించాయని, సిబ్బంది కొరతను తీర్చి ప్రజలకు ఇబ్బందులు తొలగించేలా చూస్తామన్నారు. భూపేష్ గుప్తా నగర్ లోని ప్రభుత్వ స్థలానికి ప్రహరీ నిర్మించి కబ్జాల నుంచి రక్షిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో, వారికి మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముందుంటుందని వివరించారు. జెఎన్ఎన్ యూ ఆర్ఎం ఇళ్ల వివాదాన్ని పరిష్కరించేందుకు ఇప్పటికే కలెక్టర్ తో మాట్లాడినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి , నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , దేరంగుల కృష్ణ , దుర్గయ్య గౌడ్, మెరుగు రమేష్ రెడ్డి , విజయ భాస్కర్ రెడ్డి,నాగార్జున రెడ్డి, గోపగాని లతా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా మారిన ఆట స్థలాన్ని వాడుకలోకి తెండి

## మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అరుణకు పులిపాటి రాజేశ్ కుమార్ వినతి

చార్మినార్, మేజర్ న్యూస్: బహదూర్పురా నియోజకవర్గం చందూలాల్ బరధారి లోని దూద్ బౌలి వార్డ్ ఆఫీస్ కి ఆనుకొని ఉన్న సాలరే మిల్లత్ సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసి పేరు మీద ఉన్న పిల్లల ఆట స్థలం నిరుపయోగంగా మారిందని వాటిని తిరిగి వాడుకంలోకి తేవాలని ఫలక్ నూమా మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అరుణాను కాంగ్రెస్ నేత పులిపాటి రాజేశ్ కుమార్ విన్నవించారు. ఈ మేరకు డిప్యూటీ కమిషనర్ అరుణకు ఓ వినతి పత్రాన్ని పులిపాటి రాజేశ్ కుమార్ అందజేశారు. ఈ ఆట స్థలాన్ని లక్షల రూపాలతో ఆధునీకరించి ఎంతో సుందరంగా నిర్మించుకున్న ఈ ఆట స్థలాన్ని ఇప్పుడు చెత్త కోండిలా మార్చేశారని ఆయన పేర్కొన్నారు. ఆ స్థలంలోనున్న చెత్త చెదారాన్ని తొలిగించి పిల్లలకి ఈ వేసవి కాలంలో అందుబాటులోకి తేవాలని మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ అరుణను హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మీర్ మహమూద్ అలీ ( అలీ షాన్ )తో కలిసి పులిపాటి రాజేశ్ కుమార్ విన్నవించారు.



# గచ్చిబౌలి స్టేడియంలో మిస్ వరల్డ్ సుందరీమణులకు క్రీడా పోటీలు

## పాల్గొన్న 115కి పైగా దేశాల అందాల భామలు





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన ప్రపంచ సుందరీమణులు శనివారం గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన క్రీడల్లో పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చారు. క్రీడాకారులు తాంగ్ -త మార్షల్ ఆర్ట్స్ , రోలర్ స్కేటింగ్ ప్రదర్శన చేశారు. కాగా, మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ యోగాసనాలు చేశారు. మొత్తం 10 విభాగాలకు చెందిన స్పోర్ట్స్ ఈవెంట్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మిస్ వరల్డ్ ఫౌండర్ జూలియా మోర్లీ, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, ఎంపీ, బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీబాల, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ మల్లారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ టూరిజం హనుమంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లాతో పాటు మిస్ వరల్డ్ ఫౌండర్ జూలియా మోర్లీ, రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీబాల, రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ మల్లారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ టూరిజం హనుమంత్ పాల్గొన్నారు.



# చల్లని రాజా ఓ చందమామా..!



ముషీరాబాద్,మేజర్న్యూస్ : చల్లని రాజా ఓ చందమామా! శీర్షికన త్యాగరాయగానసభలో సినీసంగీత విభావరి జరిగింది. ది జెయింట్స్ ఆధ్వర్యంలో వైయస్ రామకృష్ణ 60 వ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. డా.వకుళాభరనం కృష్ణమోహన్రావు బీసీ కమిషన్ పూర్వ ఛైర్మెన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వై.రామకృష్ణతో పాటు గంటి రామకృష్ణ,గంటి శైలజ,టి.వీణ-పాటలను ఆలపించారు.

# మాజీ ఎమ్మెల్యే బండారు రాజిరెడ్డికి ఘన నివాళి




కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్ బండారి రాజిరెడ్డి సంతాప సభ శనివారం హెచ్ బీ కాలనీ ఫేజ్-1 గ్రౌండ్లో నిర్వహించారు. ఈ సంతాప సభలో స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జరి పోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరై ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బండారు రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్త స్థాయి నుంచి మున్సిపల్ అధ్యక్షుడిగా, మున్సిపల్ చైర్మన్ గా, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మొదటి శాసనసభ్యులుగా ఎన్నికైనారని తెలిపారు. అనంతరం టీటీడీ బోర్డు మెంబర్ సభ్యులుగా పదవులు చేపట్టి ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు ఎనలేని సేవలందించారని కొనియాడారు. పేదలకు ఇండ్ల స్థలాలు, గూడు లేని నిరుపేద లకు ఇండ్లు ఇప్పించారన్నా రు. తామంతా ఆయన అడుగు జాడలో నడుస్తూ, తన ఆశయ సాధనకు కృూషి చేస్తామన్నారు.

## స్కూల్ ప్రారంభనాటికి పాఠ్య పుస్తకాలు

## అందుబాటలో ఉంటాయి : మండల విద్యాధికారి కస్నానాయక్

మహే శ్వరం,మేజర్న్యూస్(మే17): జూన్ 12 స్కూల్ ప్రారంభ నాటికి పాఠ్యపుస్తకాలు అందబాటులో ఉంటాయని మహేశ్వరం విద్యాధికారి కస్నా నాయక్ తెలిపారు.శనివారం మండల విద్యవనరుల కేంద్రానికి మొదటి విడుతలో భాగంగా 26131 పుస్తకాలు వచ్చాయి.ఈ సందర్భంగా కస్నా నాయక్ మాట్లాడుతూ..స్కూల్ ప్రారంభవరకు అన్ని పాఠశాలలకు అన్ని పుస్తకాలు అందిస్తామని తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి సహకరించండి...

## కాంగ్రెస్ నాయకులు ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 17): పట్టణ మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి కలిసి నంది హిల్స్ కాలనీలో ఇంకా మిగిలి ఉన్న అండర్ డ్రైనేజీ రోడ్లు పార్కులో అభివృద్ధి పరచుటకు ఎస్టిమేషన్స్ తయారు చేయించి తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నంది హిల్స్ లో అండర్ డ్రైనేజ్ పనులను పూర్తిచేయాలని ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫేస్ 1 అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. కృష్ణారెడ్డి మట్టా సత్యనారాయణ గౌడ్ ఫేస్ రెండు అధ్యక్షులు పులిపలుపుల ఆనందం రవీందర్ నాయక్ సురేష్ మిడిల్ కాలనీ ఫౌండర్ సూర్యనారాయణ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి శ్రీనివాసులు కలిసి విజ్ఞాపన పత్రం ఇచ్చారు. దీనికి స్పందిస్తూ చల్లా నరసింహారెడ్డి కాలనీలోని మొత్తం సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## భారత సైన్యానికి సంఘీభావంగా

# తిరంగా ర్యాలీ

### పహల్గాం ఘటనకు ప్రతీకారంగా విజయవంతమైన ఆపరేషన్
### దేశభక్తితో మారుమ్రోగిన  ట్యాంక్‌బండ్




**కీసర,మేజర్ న్యూస్(మే,17):** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడికి భారత్ సమాధానంగా చేపట్టిన విజయవంతమైన ఆపరేషన్‌ను పురస్కరించుకొని నగరంలో శనివారం సాయంత్రం తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. సిందూర్ నగరంలో ప్రారంభమైన ఈ ర్యాలీ ట్యాంక్‌బండ్ దాకా కొనసాగింది. దేశభక్తి నినాదాలతో ప్రాంతమంతా హోరెత్తింది.

మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ప్రముఖ సినీ, రాజకీయ నేతలు, మహిళలు, యువత భారీగా ర్యాలీలో పాల్గొన్నారు. చేతుల్లో జాతీయ పతాకాలు, నోళ్లలో 'భారత్ మాతా కీ జై', 'వందే మాతరం' నినాదాలతో దేశభక్తి మారుమోగింది

**"కశ్మీర్ సమస్య కాదు భారతదేశంలో భాగం"**

ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ %–% "వీరోచిత పోరాటం చేసిన సైనికులందరికీ జైజైలు పలకాలి. శాంతికి కట్టుబడి ఉండే భారత్%ౌ% దాడులకు బదులుగా ఎదురు దాడికి దిగడం అవసరమయ్యింది. మోదీ నాయకత్వంలో వ్యూహాత్మకంగా ముందడుగులు వేశాం. కశ్మీర్ సమస్య కాదని%ౌ% అది దేశంలో ఓ భాగమని, ఇప్పుడు చర్చ పీవోకేపై మాత్రమే అవసరమని" స్పష్టం చేశారు. అమెరికా వంటి దేశాల మధ్యవర్తిత్వం అవసరం లేదని, సమస్యను మనమే పరిష్కరించుకోగలమని పేర్కొన్నారు.

**మేడ్చల్ జిల్లా నుంచి భారీ సంఖ్యలో బీజేపీ శ్రేణులు**

మేడ్చల్ రూరల్ జిల్లా నుంచి బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ అధ్యక్షతన వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ అధ్యక్షుడు పట్లోళ్ల విక్రం రెడ్డి, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు,మేడ్చల్,షామిర్ పేట,కీసర,మూడు చింతల పల్లి,ఘట్కేసర్, మేడిపల్లి,వివిధ మున్సిపాలిటీల ప్రజలు, మండలాల అధ్యక్షులు పార్టీ శ్రేణులతో కలసి ర్యాలీని విజయవంతం చేశారు.



